రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

రౌడీ షీటర్లతో మాట్లాడుతున్న పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి

కామారెడ్డి, జనవరి 17 : రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడొద్దని పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీసు స్టేషన్‌లో బుధవారం ఎస్‌హెచ్‌వో చంద్రశేఖర్‌రెడ్డి రౌడీ షీటర్లకు పోలీస్‌స్టేషన్‌కు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. రౌడీ షీటర్లు నేరాలకు పాల్పడొద్దని అన్నారు. గొడవల్లో పాల్గొనవద్దని సూచించారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రౌడీ షీటర్లు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బీబీపేట్, జనవరి 17 : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా రవాణాశాఖ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విద్యాధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం 35వ మాసోత్సవ రోడ్డు భద్రతా వారోత్సవ కార్యక్రమంలో భాగంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులు అన్ని ధ్రువీకరణ పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా రవాణాశాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రమేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్

బీబీపేట్, జనవరి 17 : మండల కేంద్రంలోని తిమ్మయ్యగారి సుశీల-నారాయణరెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. సాయిరాహుల్‌గౌడ్, పవన్‌గౌడ్‌కు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి రూ.10 వేలను వాలీబాల్ టోర్నమెంట్ ఖర్చులకు అందజేసినట్లు ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. వాలీబాల్ క్రీడాకారులు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించడానికి అండగా ఉండి కృషి చేసి ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యుడు నీల స్వామికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు స్వామి, పాత స్వామి, నరేశ్, శ్రావణ్, రాజేశ్, శ్రీశైలం, వాలీబాల్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత హన్మాజీపేట్

బాన్సువాడ రూరల్, జనవరి 17 : బాన్సువాడ మండలంలోని హన్మాజీపేట్ గ్రామంలో ఐదు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ బుధవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో సంగోజీపేట్ జట్టుపై హన్మాజీపేట్ జట్టు విజయం సాధించింది. విజేతగా నిలిచిన హన్మాజీపేట్ జట్టుకు రూ.20వేల నగదుతోపాటు ట్రోఫీ, ద్వితీయ స్థానంలో నిలిచిన సంగోజీపేట్ జట్టుకు రూ.10వేల నగదు, ట్రోఫీని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి రవీందర్‌రెడ్డి అందజేశారు. సర్పంచ్ బోనాల సుభాష్, నాయకులు సంజీవ్, బోనాల సాయిలు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరులోగా బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అందజేయాలి

- ఎట్టి పరిస్థితుల్లో గడువును పొడిగించే ప్రసక్తేలేదు
- రైస్‌మిల్లర్లకు కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, జనవరి 17: గత వానాకాలం (2022-23) సీజన్‌కు సంబంధించి కస్టమ్ మిల్లింగ్ రైస్‌ను నెలాఖరులోగా ఎఫ్‌సీఐకి అందజేయాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా 24 గంటలు మిల్లింగ్ చేయాలని సూచించారు. కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌తో కలిసి 62 బాయిల్డ్ అండ్ రా రైస్ మిల్లర్లతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వానకాలానికి సంబంధించి ఇంకా 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని భారత ఆహార సంస్థకు అందజేయాల్సి ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో గడువు పొడిగింపు ఉండదని స్పష్టం చేశారు. లక్ష్యాన్ని అధిగమించని మిల్లర్లకు 125 శాతం జరిమానా విధించడంతో పాటు వచ్చే సీజన్‌లో ధాన్యం కేటాయించబోమన్నారు. జుక్కల్ నియోజకవర్గంలో 39 మంది రైస్‌మిల్లర్లు లక్ష్య సాధనలో చాలా వెనుకబడి ఉన్నారని తెలిపారు. జిల్లాలో రోజు 4,221 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లింగ్ చేయడానికి అవకాశం ఉన్నా, అలసత్వం కారణంగా రాష్ట్రంలో చాలా వెనకబడి ఉన్నట్లు తెలిపారు. లక్ష్యాన్ని 10 రోజుల్లో చేరుకునేలా ప్రణాళికను రూపొందించుకోవాలని సూచించారు. నాలుగు రోజుల తర్వాత తిరిగి సమీక్షిస్తానని అన్నారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ అభిషేక్ సింగ్, రైస్ మిల్లుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల లింగం, సహాయ పౌర సరఫరాల అధికారి నిత్యానందం, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

పాల్గొన్న అధికారులు, రైస్ మిల్లర్లు

కేంద్ర మత్స్య, పశు సంవర్ధక శాఖ మంత్రి పురుషోత్తం రూపాలను బుధవారం ఢిల్లీలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

– కామారెడ్డి, జనవరి 17

రజక సంఘం నూతన కార్యవర్గం

బాన్సువాడ రూరల్, జనవరి 17 : మండలంలోని బోర్లం గ్రామ రజక సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రజక సంఘం గ్రామ అధ్యక్షుడిగా మద్ది గంగారాం, ఉపాధ్యక్షుడిగా పెద్దపూల గంగారాం, ప్రధాన కార్యదర్శిగా మద్ది మోహన్, కోశాధికారిగా గోపన్‌పల్లి రమేశ్, కార్యవర్గ సభ్యులుగా లచ్చయ్య, కాశీరాం, రాములు, శ్రీనును ఎన్నుకున్నారు. సంఘం పెద్దలు పెద్ద గోపన్‌పల్లి సాయిలు, మద్ది సాయిలు, కైరతి గంగారాం, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నస్రుల్లాబాద్, జనవరి 17 : మండలంలోని సంగం, బస్వాయిపల్లి గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. పీఎం కిసాన్, పంటలు, డ్రోన్‌తో పిచికారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ విఠల్, నోడల్ అధికారులు సందీప్, రా హుల్, ఆరోగ్య సిబ్బంది శ్రావణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

భిక్కనూరు/రామారెడ్డి, జనవరి 17 : భిక్కనూరు మండలంలోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో బుధవారం కుర్మ యువ చైతన్య సమితి కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ ను జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రోల్ల స్వామి బుధవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కుల పెద్దలు పోచయ్య, శ్రీశైలం, మల్లేశం, ఎల్లయ్య, నారాయణ, రెడ్డి, బయన్న, బీరయ్య, ఐలయ్య, పోచయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. రామారెడ్డిలో మున్నూరుకాపు సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. సంఘం మండల అధ్యక్షుడు కడెం శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తంకరి రవి, కల్కి ప్రింటర్స్ శ్రీధర్, సంఘం మండల ప్రధాన కార్యదర్శి హన్మాండ్లు, స్వామి, బండి లింగం, పైడాకుల కృష్ణ, బండి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లించాలి

బీబీపేట్, జనవరి 17 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి నవీన్ ఆధ్వర్యంలో సిబ్బంది కలిసి బుధవారం గ్రామంలో ఇంటి పన్ను వసూలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నవీన్ మాట్లాడుతూ.. ఇంటి పన్ను చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని కోరారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

కామారెడ్డి, జనవరి 17 : జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి వివిధ తరగతుల్లో ప్రవేశానికి ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 6వ తేదీ వరకు బాలికలు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రణీత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. www.tmreis.telangana.cgg.gov.in ద్వారా లేదా టీఎంఆర్ఈఐఎస్ మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాఠశాల స్థాయి 5 నుంచి 8వ తరగతి వరకు, కళాశాల స్థాయిలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ, బైపీసీ పదో తరగతి మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయని తెలిపారు.

గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు

గడువు పొడిగింపు

భిక్కనూరు, జనవరి 17 : గురుకుల ప్రవేశ పరీక్షకు దరఖాస్తు గడువును పొడిగించినట్లు గురుకుల విద్యాలయ ప్రిన్సిపాల్ నర్సింహరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. ప్రస్తుతం నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

ప్రైవేట్ కళాశాలల సంఘం ఉమ్మడి జిల్లా కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

ఖలీల్‌వాడి, జనవరి 17 : ఉమ్మడి జిల్లా ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాల సంఘం ఎన్నికలు నిజామాబాద్ నగరంలో బుధవారం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మధుసూదన్‌జోషి (వెక్టార్ జూనియర్ కళాశాల-నిజామాబాద్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా హన్మంత్ రావు (శ్రీఆర్యభట్ట జూనియర్ కళాశాల -కామారెడ్డి), కోశాధికారిగా సంగం సంతోష్ (శ్రీసాయి జూనియర్ కళాశాల - నందిపేట్), ఉపాధ్యక్షుడిగా మైసయ్య (ఠాకూర్ జూనియర్ కళాశాల -బాన్సువాడ), సంయుక్త కార్యదర్శిగా అరుణ్‌కుమార్ (ఎస్‌పీఆర్ జూనియర్ కళాశాల-డిచ్‌పల్లి), రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా సూర్యప్రకాశ్ (ఉషోదయ కళాశాల-బోధన్), బాలాజీరావు (సాందీపని కళాశాల-కామారెడ్డి) సంఘ గౌరవ అధ్యక్షుడిగా సీహెచ్.రజనీకాంత్ (కాకతీయ కళాశాల- నిజామాబాద్), ముఖ్య సలహాదారులుగా ముజీబ్‌అలీ (క్రీసెంట్ కళాశాల-నిజామాబాద్) ఎన్నికయ్యారు. ఎన్నికలకు రాష్ట్ర అధ్యక్షుడు హరిప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వరదారెడ్డి, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గౌరు తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.

నర్సరీలో అన్ని రకాల మొక్కలు పెంచాలి

రాజంపేట్, జనవరి 17 : మండలంలోని పెద్దాయిపల్లిలో ఉన్న నర్సరీని ఎంపీడీవో బాలకిషన్ బుధవారం పరిశీలించారు. ప్రతి రోజూ క్రమంతప్పకుండా మొక్కలకు నీటిని అందించాలని పంచాయతీ సెక్రటరీకి సూచించారు. అన్ని రకాల మొక్కలను పెంచాలన్నారు. ముఖ్యంగా జామ, ఉసిరి, బొప్పాయి, మునగ తదితర మొక్కలను పెంచాలని సూచించారు. ఎప్పటికప్పుడు కలుపు మొక్కలను తొలగించాలని, సంరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఎంపీడీవో వెంట ఎంపీవో రఘురాం, పంచాయతీ సెక్రటరీ సోని, టీఏ రాజు పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలకిషన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో సతీశ్

పన్నులను వంద శాతం వసూలు చేయాలి

గాంధారి, జనవరి 17: గ్రామాల్లో ఇంటి పన్నులను వంద శాతం వసూలు చేయాలని గాంధారి ఎంపీడీవో సతీశ్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి పనులకు హాజరయ్యే కూలీల సంఖ్య పెరిగేలా చూడాలన్నారు. గ్రామాల్లోని నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ప్రతి రోజూ నీరు పట్టాలని, వాటిని సంరక్షించాలని సూచించారు. పంచాయతీ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఉపాధి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీవో రాజ్‌కిరణ్‌రెడ్డి, ఏపీవో మహేశ్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

గణనీయంగా పెరిగిన పాల ఉత్పత్తి

- విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి
- తాడ్వాయి మండలంలో పర్యటించిన అధికారిణి

పాల ఉత్పత్తిదారులతో మాట్లాడుతున్న విజయ డెయిరీ ఎండీ లక్ష్మి, పక్కన కలెక్టర్ పాటిల్

ఎల్లారెడ్డి, జనవరి 17: రాష్ట్రంలో పాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని విజయ డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మి అన్నారు. బుధవారం ఆమె కలెక్టర్ జితేశ్ వీ పాటిల్‌తో కలిసి తాడ్వాయి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. కరడ్‌పల్లి, ఎర్రాపహాడ్ గ్రామాల్లో పాడి రైతులతో మాట్లాడారు. పాల ఉత్పత్తికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎర్రాపహాడ్ గ్రామంలో మిల్క్ చిల్లింగ్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గతంలో రోజుకు రెండు లక్షల లీటర్ల పాల ఉత్పత్తి ఉండగా.. ప్రస్తుతం ఐదు లక్షల లీటర్లకు చేరుకున్నదని అన్నారు. గతంలో పాలను మహారాష్ట్రకు ఎగుమతి చేసేవారమని, ప్రస్తుతం మన రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు టెట్రా ప్యాకింగ్ చేసి సరఫరా చేయాలని చూస్తున్నామని తెలిపారు. ఆమెవెంట స్థానిక పాల ఉత్పత్తిదారుల సంఘం నాయకులు నర్సింహారెడ్డి, కిష్టారెడ్డి, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The Public in General is hereby informed that my clients 1. Sri, Thati Veeresham S/o Sathyanarayana 2. Smt. Thati Jyothi w/o Veeresham 3. Sri.Thati suresh S/o Sathyanarayana 4. Smt. Thati Jyothi W/o Suresh all R/o R/o H.No.2-57, Gandhary Village & Mandal Dist: Kamareddy have entered in to Agreement of sale with Chigullapally Srinivas S/o Pandari R/o H.No. 5-3-175/403, Vidyanagr Colony ,Kamareddy and Kothapally Sreedhar Rao S/o Pundareekam R/o flat. No.510.A-Block, Subishis Gouthami Kompally Cineplanet Kompally, Medchal- Malkajigiri for Purchase of their Existing House(G+3) Storied RCC Roofed House Building with Open Place bearing.MC.No.5-3-192 to 196, Part of Plot No 101 in Ward. No.5, Block. No.3 & Portion of Open Place bearing MC.No.5-3-196/a,5-3-196/1, Part of Plot. No. 99,101,102 & Plot. No.100 in Ward, No.5, Block.No.3 situated at Vidyanagar Colony.Kamareddy Town & Dist ,accordingly paid earnest Money and agreed to pay remaining sale Consideration, and get the above said Plot registered in their favour.

Therefore the general Public are hereby informed that, whoever having any objection,claim, which is legally tenable can approach the undersigned within **7 days** from the date of Publication of this Notice otherwise such claim or interest shall not be entertained and same will be treated as null and void not maintainable under law

DESCRIPTION OF PROPERTY

Existing House(G+3) storied RCC Roofed House Building with Open Place bearing.MCNo.5-3-192 to 196, Part of Plot No 101 in Ward. No.5, Block.No.3 & Portion of Open Place bearing MC.No.5-3-196/a,5-3-196/1, Part of Plot. No. 99,101,102 & Plot. No. 100 in Ward, No.5, Block. No.3 admeasuring North to South: 100.0 Feet and East to West: 40.0 feet and the Total Area of which: 4000.0 Sq feet (444.4 Sq yards)

Bounded By: North: Remaining Portion of Vendor No 1 & 3.South: Nizamsagar Road,East: 30.0 feet wide Road,West: Remaining Portion of Vendor No 1 & 3,Situated at Vidyanagar Colony. Kamareddy Town & Dist

Date: 18-01-2024

Sd/-P. Ratnakar Rao,Advocate ,H.No.5-4-6, Sai Bagh, Kamareddy, Cell: 9393009414.

అక్షింతల పంపిణీ

ఎల్లారెడ్డి, జనవరి 17: అయోధ్య పూజిత అక్షింతలను మండలంలోని భిక్కనూర్ గ్రామంలో బుధవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ముందుగా సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని శ్రీరాముని ఆలయం నుంచి పూజిత అక్షింతలతో ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్‌తోపాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మండలం భిక్కనూర్‌లో అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు మృతి

పెద్ద కొడప్‌గల్, జనవరి 17: మద్యం మత్తులో పురుగుల మందు తాగి యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని బేగంపూర్‌లో చోటుచేసుకున్నది. ఎస్సై కోనారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపూర్ గ్రామానికి చెందిన లంబాడి గురుదాస్(28) సోమవారం మధ్యాహ్నం తమ పొలం వద్ద మద్యం మత్తులో పురుగుల మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబీకులు, స్థానికులు అతడిని చికిత్స నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు నిజామాబాద్ ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లాడు. పరిస్థితి విషమించి మంగళవారం రాత్రి మరణించాడు. మృతుడి భార్య అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతుడికి మూడేండ్ల కుమారుడు ఉన్నాడని గ్రామస్తులు తెలిపారు.

పుల్కల్ సహకార సంఘం అభివృద్ధికి కృషి

నూతన చైర్మన్ రామకృష్ణారెడ్డి

చైర్మన్ రామకృష్ణారెడ్డికి ధ్రువీకరణ పత్రాన్ని అందజేస్తున్న ఎన్నికల అధికారి

బిచ్కుంద, జనవరి 17: పుల్కల్ సహకార సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని చైర్మన్ రామకృష్ణారెడ్డి(భీంపటేల్) అన్నారు. మంగళవారం బిచ్కుందలో నిర్వహించిన సమావేశంలో ఆయనను సొసైటీ అధ్యక్షుడిగా డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని ఎన్నికల అధికారి రమేశ్ అందజేశారు. అనంతరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు అందుబాటులో ఉంటూ సేవలను అందిస్తానని అన్నారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు.. నూతన అధ్యక్షుడికి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప, మాజీ జడ్పీటీసీ నాగ్‌నాథ్, నాయకులు వెంకట్‌రాంరెడ్డి, శెట్కార్ రాజు సేట్, జయప్రదీప్, నూకల రాజు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

సెల్‌ఫోన్‌ను అందజేస్తున్న పోలీసు

నిజాంసాగర్, జనవరి 17: జుక్కల్ మండల కేంద్రానికి చెందిన సచిన్‌కు బుధవారం జుక్కల్ ఎస్సై సత్యనారాయణ సెల్‌ఫోన్‌ను అందజేశారు. సచిన్ గత సంవత్సరం ఆగస్టు 18వ తేదీన జుక్కల్ మండల కేంద్రంలో వన్‌ప్లస్ సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. అదే రోజు పూర్తి వివరాలతో జుక్కల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్ ఆచూకీ కొనుగొని స్వాధీనం చేసుకున్నారు. దానిని బాధితుడికి అందజేసినట్లు ఎస్సై తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-319415-All

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్ 200/- మాత్రమే, ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సప్తాహంలో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

బిచ్కుంద, జనవరి 17: మండల కేంద్రంలోని మల్కాపూర్ హనుమాన్ ఆలయంలో అఖండ హరినామ సప్తాహం కొనసాగుతున్నది. బుధవారం నిర్వహించిన కార్యక్రమాల్లో జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఆయనవెంట నాయకులు ఉన్నారు.

ట్రాఫిక్ తిప్పలు..

ఎల్లారెడ్డి, జనవరి 17: పట్టణంలో రోడ్డు పైనే ఆర్టీసీ బస్సులు నిలిపి ఉంచడంతో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు ఏ ర్పడుతున్నాయి. బస్టాండ్ ఎదురుగా ఒకే వైపునకు వెళ్లే బస్సులు నిలిచి ఉండడంతో అటు ఆర్టీసీ బస్సులకు ఇటు ప్రైవేటు వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. చాలా సందర్భాల్లో బస్టాండ్ ఎదుట ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా చూడాల్సిన అవసరం ఉన్నది.

అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం

- రెండు వారాల్లో ఐదు ట్రాక్టర్ల పట్టివేత
- కేసుల నమోదుతో అక్రమార్కుల్లో వణుకు

పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్

డోంగ్లీ, జనవరి17: కొంత కాలంగా ఇసుక అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతున్నది. వాగులు, నదులు.. ఇలా ఎక్కడ ఇసుక లభిస్తే అక్కడ తోడేళ్లలా ఇసుకను తవ్వి పట్టణాలకు చేరవేస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ఇసుకను రూ.నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ అధికారులు ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లపై కొరడా ఝుళిపిస్తున్నారు. కేవలం రెండు వారాల వ్యవధిలోనే డోంగ్లీ మండలంలో ఇసుక తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను రెవెన్యూ శాఖ అధికారులు పట్టుకున్నారు. ట్రాక్టర్లకు జరిమానా విధించడంతో పాటు డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తున్నారు. తహసీల్ కార్యాలయంలో జరిమానా చెల్లించడంతోపాటు కోర్టు చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ట్రాక్టర్ నిర్వాహకుడికి ఏర్పడుతున్నది. దీంతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్న వారి గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అక్రమంగా ఇసుకను తరలించడానికి జంకుతున్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

ఆధార్ కేంద్రం తనిఖీ

ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న గిర్దావర్ మహ్మద్

డోంగ్లీ, జనవరి 17: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న ఆధార్ కేంద్రాన్ని గిర్దావర్ మహ్మద్ బుధవారం సందర్శించారు. ఆధార్ నమోదు తదితర వివరాలను పరిశీలించారు. జాప్యం లేకుండా వివరాలు నమోదు చేసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. అక్రమ వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. సెంటర్ వచ్చే వారికి టోకెన్లు సక్రమంగా జారీ చేయాలన్నారు.